16 పేజీలు అణా: స్థాపితం 1930 R. No. M. 3152

# జమీన్ రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 27—9—40. | సంచిక 39

ఈ వారంలో—
1. నెల్లూరు మండ్యట్లు.
2. మాయాజా కావ్య.
3. కథ: నాబరా.
4. జమీందారీలలో శాసనాలు.
5. తోటకూరాలు అంతరించే మార్గం.
6. కొండపూడి ఆదిశేషారెడ్డి గారి విచిత్ర రాగాలు.

## అది చావా? ఆత్మహత్యా? లేక మర్డరా?

ఈదూర్లో శ్రీమతి గూడూరు కృష్ణమ్మ గారి యింట్లో గత 7 తేది చోరీ జోయిందనీ- షుమారు రు 1600 ల సొత్తులుపోతే షుమారు రు 450 ల క్రియంవేసి తగ్గించి వ్రాశారనీ తెలుస్తుంది. అదుండనీ—

ఈ సందర్భంలో పోలీసులు ఆ గ్రామ కాపురస్తుడు నారాబత్తుడి యింట్లో సోదావేసి కొన్నినగలు తీసుకొన్నా రట. కాని అవి చోరీ సొత్తులు కావని పిర్యాది చెప్పిందనీ తెలుస్తుంది.

ఈ విషయంలో నారాబత్తుణ్ణి గత 20 తేది రాత్రి వరకు పోలీసు కస్టడీలో బెట్టుకున్నట్టున్నా 21 తేది వేకువన్నే పోలీసులు కోడూరుకుపోయి అక్కడ నుండి వెళ్ళిపోయినట్టున్నా, నారాబత్తుడు ఏమైనాడో ఎవరికి తెలియనట్టున్నా, 22 తేది సా॥ 3 గం॥కు పొలంలోవుండే ఒక బావిలో శవం తేలినట్టున్నా, పంచాయతీచేసి పోస్టుమార్టమకు పంపినట్టున్నా తెలుస్తున్నది—

ఈ విషయాన్ని గూర్చి అప్పుల్లో నేగాక, ఆ ఫిర్కాలోనే గాక, ఈ తాలూకా అంతా ఏ మేమో చిత్ర విచిత్రమైన వదంతులు ప్రబలిపోయి ఉన్నాయి-

## ఇందునుగూర్చి నాప్రశ్నలు?

20 తేదిరాత్రి యీదూర్లో పోలీసు కస్టడీలో ఉన్న నారాబత్తుడు ఏమైనాడు?

పరారి అయినాడంటారా? అతన్ని కొట్టకుండా, పూర్తిగ సరైన విచారణ చేయకుండా

## ఈదూరులో నారాబత్తుడి చావును గూర్చిన దుర్వదంతులు దేశమంతా గుబ్బటిల్లిపోతున్నవి !!!

తెల్లవారేటప్పటికి పోలీసులంతా కోడూరు చేరడానికి కారణమేమి?

ఈ నారాబత్తుణ్ణి కస్టడీలో పెట్టుకొన్నట్లు గాని పరారి అయినట్లుగాని ఏమైనా రికార్డు చేసినారా?

నారాబత్తుణ్ణి వెతుకుతున్న అతని అల్లుడు విడవలూరు వెంకటరత్నాన్ని 22 తేది నెల్లూర్లో పోలీసు కస్టడీలో పెట్టింది నిజమేనా?

నారాబత్తుడి యింట్లో దెచ్చిన నగలు ఎందుకు అతనికి వాప్సు చేయలేదు. అవిఎప్పుడు తిరుగా వారిభార్యకు యిచ్చారు?

ఇంతగల్లా ఊళ్లోవుంటే మునసబ్ 22 తేది శవం తేలినప్పుడు పూళ్లోలేకుండా ఎక్కడకు పోయినాడు?

22 తేది పగలు షుమారు 3 గంటలకు శవం బావిలో తేలితే రాత్రి 7 గం॥కు కరణం రిపోర్టు వ్రాసేవరకు దిక్కు న్నట్లు కనపడదే మునసబెక్కడ? ఇతనిమీద ఏం చర్యతీసుకున్నారు?

రిపోర్టు పోలీసుకొక కాపీ, స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటుకొక కాపీ, పంపితే సబ్ మేజిస్ట్రేటుకు పోయిన కాపీతిరుగా పూళ్లోకి ఎవరు తెచ్చారు? అకాపీ సబ్ మేజిస్ట్రేటుకు ఏకాలానికి చేరిందా?

23 తేది ఉదయం సర్కిల్ నారాబత్తుడి అల్లుణ్ణి నెల్లూరునుండి తనకారులో తెచ్చింది నిజమేనా?

శవాన్ని పంచాయతీ చేయడానికి గ్రామ పంచాయతీ మెంబర్లున్నారు; విలేజీ కమిటీ మెంబర్లున్నారు. వారి నెందుకు పిలువలేదు. మునసబుకు అనుకూలురను మాత్రమే ఎందుకు పిలిచారు? గ్రామంలో రెండు పార్టీలుండేసంగతి సర్కిల్ కు తెలుసుకదా ఇరుపార్టీలవారిని ఎందుకు పంచాయతీలుగా వేయలేదు. ఈ గ్రామస్థులెందరో ఉండగా పరాయి గ్రామస్థుడు పిడగకను పూరు మర్డరుకేసులో ముద్దయిగావున్న గోగినేని శ్రీరాములుగారిని ఎందుకు పంచాయతీదారుగా వేసుకున్నారు? శవము తేలిన విషయం రిపోర్టు చేసిన కరణాన్ని ఎందుకు పంచాయతీదారుగా వేయలేదు?

## వెంకటగిరికి దుస్సలహాలు

ఈ ప్రశ్నలు వాలో చెక్కివేసుకుంటే ఎన్నో సందేహాలుదయిస్తున్నవి. సర్కిల్ యిన స్పెక్టరు కూడా 20 తేది ఈదూర్లోనే ఉన్నట్టు తెలుస్తుంది.

కావున జిల్లా సూపరింటెండెంటుగారు S. I & C. I గార్లను తోడుకపోకుండా ఒక్కరేవెళ్లి, చనిపోయిన నారాబత్తుడిభార్య, అతని అల్లుణ్ణి ఇతరనిర్బంధాలనుండి తొలగించి వార్ని, గ్రామస్థులను, ముందు రహస్యంగా విచారిస్తే అంతా బైటబడుతుందంటారు.

రు 1600 ల చోరీసొత్తును షుమారు రు 450 క్రయం వేయడానికి కారణమేమి? అట్లుంటే ఆ విజిటు బుక్కును తన్కీ చేయండి సుడుపులు కొట్టివేతలేమన్నా ఉన్నవో తెలుస్తుంది. కరణం వ్రాసిన రిపోర్టు వగైరాలుకూడా తన్కీ చేయండి.

అసలు పోలీసుకస్టడీలో ఉన్నాడా? పోలీసు కస్టడీలో ఉన్నవ్యక్తి ఏలాపోయినాడు?

తప్పించుక పోయి బావిలోబడి ఆత్మహత్య చేసుకున్నాడందామా అంత నిర్బంధమేదైనా ఉంటేగదా అలా చేసుకోవాలి?

లేదా ఎవరైనా చంపిబావిలో వేశారందామా? పోలీసుకస్టడీలో ఉండే మనిషినివారికి తెలియకుండా ఎవరు చంపడానికి సాధ్యము?

పోలీసుకస్టడీలో నుండి పారిపోయినాడా అంటే ఆవిచారగ పోలీసుచేసినట్టులేదే! పడి చచ్చిందా, చంపిపడవేసిందా పోస్టు మార్టంలో తెలియదా?

ఏవిధంగా ఆలోచించినా అగమ్యగోచరంగా ఉంది. ఈవార్తలో సంతోషకరంలేదు. కావునపోలీసు సూపరింటెండెంటుగారు స్వయంగా తనిఖీచేసి విచారించవలసిన అన్నివిధాలా ముఖ్యమైన అవసరము.

### మరికొన్ని వివరాలు.

పై బండికట్ల నారాబత్తుని చావును గూర్చి నేడు (తే 27 ది) జిల్లా మేజిస్ట్రేటు వద్ద ఈదూరు గ్రామస్థులొక పిటీషను పెట్టినట్టు తెలుస్తుంది.

★

ఈ పిటీషనుకుముందే నెల్లూరు డిస్ట్రిక్టు కలెక్టరువారుకూడా ఈ కేసువిచారణకు ఈదూరుకు యీదినం (తే 27 ది) పోయి ఉన్నాడని కూడా తెలుస్తున్నది.

—మా ప్రత్యేకవిలేకరి.

## "రాజా 1933 నుండి వ్యావహారిక దుస్సలహాలతో బాధపడుతున్నాడు"

—జిల్లాజడ్జి తీర్పులో.

"From 1933 the Rajah has been Suffering from bad legal Advice"—

"1933 నుండి రాజా వ్యవహారిక దుస్సలహాలతో బాధపడుతున్నాడు"

ఈమాటలు మన మన్నవిగావు. నెల్లూరు జిల్లాజడ్జి మేక్ దోరగారు సింహాసనం మీద కూర్చొని పిడూరు, లక్ష్మీనరసింహాపురం రైతులకు రాజాకు జరిగిన దావా జడ్జిమెంటులో వ్రాస్తూ కేసు రైతులకు అనుకూలంగా తీర్పు జెప్పారు.

(ఆవివరాలు ముందు ప్రకటింపబడును)

ఈమాట 1931-1932 లో ప్రభుత్వం గూడా అన్నది-

ఇక మేమో ఎన్నిరోజులుగనో యీ విషయం నెత్తిన నోరుబెట్టుకొని మొత్తుకుంటూనే ఉన్నాం. ఎవడయినావినేది?

## రామ! రామ!! లీగల్ అడ్వయిజరు వకీలు వకరేనా?

ఓనివాణమా! నీకు మహాధ్వనరాసుల్లో కన్ను తెరుచడం లేదుగాని లీగల్ అడ్వయిజరు-వకీలు ఒకరేకావడంవల్ల రైతులు, ఎస్టేటు, ఎంతనష్టపడుతున్నదో ఆ దేవుడికే ఎరుక!

తమకు అభిమానముంటే కనకాభిషేకం చేయ ఎవరొద్దన్నారు? కానీ ఇకనైనా ఈ రెండు ఘోర్టుపోలికనాలు ఒకరి క్రింద ఉంచవద్దయ్యా!

—హి. హై.

# ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గఅవసరసమావేశం

## 21 తేది నెల్లూరులో జరిగింది.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ అవసర సమావేశము ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మందసా కేసులనుగురించి చర్చించటానికి 21-9-40 తేదీన నెల్లూరులోని జమీన్ రైతు కార్యాలయములో సాయంత్రం 3 గంటలకు శ్రీమతి భారతీదేవిరంగాగారి అధ్యక్షతను జరిగినది. యీదిగువ తీర్మానాలు ఆమోదింపబడినాయి.

### తీర్మానాలు.

(1) అఖిలభారత కాంగ్రెసుకమిటీ బొంబాయిలో సమావేశమై స్వాతంత్ర్యమును బ్రిటిషు ప్రభుత్వముతో రాజీవిధానమువల్ల సంపాదించుట దుర్లభమని గుర్తించి, వాక్స్వాతంత్ర్యమును సంపాదించుటకు పూనుకున్నందులకు యీసంఘము వారు సంతృప్తిని వెల్లడించుచున్నారు. మరియు యిదివరకే పోరాటమున విముక్తి రైతులుండి, ప్రభుత్వ నిర్బంధవిధానానికి ఆహుతియవుతున్న, రైతుకూలీలు, భారతకాంగ్రెసు నడుపబోవు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొని, నిండుసహాయసంపత్తిని యివ్వగలరని యీ సభవారు విశ్వసిస్తున్నారు.

(2) ఇటీవలఆంధ్రదేశంలో ఆకలిమంటచే బాధపడుచున్న కూలీరైతులు జరపే ఆకలియాత్రలను యీసంఘమువారు బలపరుచుచూ రాష్ట్ర మంతటా ప్రతి తాలూకా ఆఫీసులవద్దకు బ్రహ్మాండమైన "ఆకలియాత్రలను" సాగించవలసినదిగా యీ సంఘమువారు పీడితరైతు కూలీలను హెచ్చరించుచున్నారు.

(3) గుంటూరుజిల్లా రైతుసంఘ ఎన్నికల తగాదాల పరిష్కారం చేయుటకు అధ్యక్షులైన శ్రీమతి భారతీదేవి రంగాగారికి అధికారము యివ్వడమైనది.

(4) రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గములో అప్పుడప్పుడు కల్గే ఖాళీలను అవసరమునుబట్టి భర్తీ చేయుటకు అధ్యక్షులకు అధికారంయివ్వడమైనది.

(5) ప్రభుత్వము ప్రజాభిప్రాయాన్ని గూడ తిరస్కరించి మందసా రైతులపైనను, రైతు నాయకులపైనను కేసులు వుపసంహరించుకోక, వారినిఅన్యాయముగాశిక్షించి భయపెట్టజూచుట గర్హనీయము.

ప్రభుత్వనిర్బంధ విధానానికిగురియైన మందసా రైతువీరులను, వారి రక్షణార్థము సహాయము చేసిన వారందరికి ముఖ్యంగా బర్మా ఆంధ్రరైతు రక్షణ సంఘమువారిని అభినందించుచున్నారు మందసా రైతులు విడుదల అయ్యేవరకు ఇంకా తీవ్రముగా ఆందోళన చేయాలనీ అందుకై మందసా, రంగా నిర్బంధ నిరసనదినోత్సవములు ఎప్పటివలెనే బ్రహ్మాండముగా జరుపుతూనే వుండాలనీ, ఆంధ్రరైతులను సేవకులను యీసంఘము వారు హెచ్చరించుచున్నారు.

### మలబారు కాల్పులు.

కేరళరాష్ట్ర కాంగ్రెసుసంఘ ఆదేశానుసారము రాష్ట్రమంతటా శాంతియుతమైన, సక్రమమైన పద్ధతులద్వారా ఏర్పాటుచేయబడిన అసమ్మతిసభలను చెదరగొట్టి ఆప్రజలపై తుపాకులు ప్రేల్చిన ప్రభుత్వచర్యకు యీసభవారు అసమ్మతి తెల్పుచున్నారు.

ఈకాల్పులకు గురియై మరణించిన, గాయపడిన ప్రజల కుటుంబాలకు తమసానుభూతి నందజేయుచున్నారు.

నన్నపనేని వెంకటసుబ్బయ్య,
ఆఫీసు కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

# తప్పు రాజాజీదికాదు -నాది

## "హరిజన"లో గాంధీజీ ప్రకటన.

"రాజాజీని నాకు చాలాకాలంనుండీ తెలుసు. అతడు మంచి తత్వజ్ఞుడు కాబట్టి తనకు కలిగిన సంకటాన్ని బహుకొద్దికాలంలో మరచిపోతాడు. ఒకసమయంలో రాజగోపాలాచారిగారు యిలా అన్నారు. "అహింసా సిద్ధాంతాన్ని గురించి నాకు తెలిసినంతబాగా మీకు తెలియదు."

నిజంగా నేనేమైనా సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేక తప్పుత్రోవలోకి తీసుకపోతున్నానేమో ననిపించింది. ఢిల్లీతీర్మానాన్ని రాజాజీగారు కేవలం నాప్రోత్సాహము మీదనే చేశారు. కాంగ్రెసులో గొప్ప నాయకులలో ఒకడైన రాజాజీగారిమాటకు విలువ లేకపోవడం చాల విచారకరము. దుర్బలుడు అకస్మాత్తుగా న్యాయాన్ని అనుసరిస్తాడు. అహింసాసిద్ధాంతాన్ని అనుసరించే ఒక మంచిబలిష్ఠుడు అకస్మాత్తుగా అన్యాయం చేస్తాడు. రాజాజీని అందరూ ఖండించి పరిహసించి అతడు చాలినన్నాళ్ళకు గురికావలసివచ్చిన దేశం చేసినందుకు నేను చాల అన్యాయముచేసినను.

నేను రాజాజీకి అన్యాయం చేసినమాదన్నైతే కాంగ్రెసు కార్యసంఘానికి గూడ అన్యాయం చేసినవాడనే, సత్యాగ్రహానికి నన్ను సంపూర్ణాధికారిగా చేస్తే వారు నేను చెప్పినట్లు నడుచుకోవాలి.

నన్ను అక్షరాల్లాగా నాయకత్వం తప్పుత్రోవలో వుంచిన వారెవరో ఏమీలాగించలేదు. వార్ధాలో కార్యసంఘంవారు చేసినతీర్మానానికి నేను కారకుడను. నేను వారిని ప్రోత్సాహపరచకుండిపట్లయితే వార్ధాతీర్మానాన్ని చేసివుండేవారుకారు.

బొంబాయిలో మొన్న జరిగిన కాంగ్రెసు తీర్మానాన్ని అందరూ అనుసరించినట్లయితే మన యొక్క గమ్యస్థానానికి మనము చాల త్వరలో చేరగలము. నా యొక్క తప్పును దిద్దుకోవడమే యీ వ్యాసోద్దేశం. రాజాజీలో రక్తిమా లేదని ఈవ్యాసంవల్ల దేశీయులు తెలుసుకోవలయును.

## రాజాజీ సలహా.


బొంబాయియొక్క తీర్మానం అంగీకరించబడినట్లయితే రాజాజీగారు చెప్పారు అఖిలభారత మహమ్మదీయులపట్ల కేంద్రంలో ప్రధానిగా నుండమని కోరడం సత్యంతోవి ఆక్షేపించడానికి కారణంలేదు. ఏలనన భారతదేశంలో మహమ్మదీయులు అధిక సంఖ్యాకులుగానున్నారు.

భారతదేశంలో ఆంధ్రులకెంత గౌరవస్థానమున్నదో మహమ్మదీయులకు అట్టిస్థానమే వున్నది. యుద్ధమంతరించి భారతదేశము స్వతంత్రదేశమైనతే అప్పుడు కాంగ్రెసువారు ఒక మహమ్మదీయునికి కాదు, క్రైస్తవునిగాని, లేక సిక్కునుగాని, పార్శీనిగాని, జాతిమత విచక్షణలేకుండా ఎవనినైననూ తన ప్రధానిగా తీసుకోడానికి సంసిద్ధంగా వున్నది.

భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కల్గు నిమిత్తం కాంగ్రెసువారు ఒకగొప్ప అహింసాయుతమైన సంఘర్షణను ప్రారంభించ పోతున్నారు. కావున దేశీయులు అధర్మబుద్ధితో అనవసర విమర్శలు గావించుటకు కాంగ్రెసువారు ఏ మాత్రము అవకాశమును కలుగనీయ కూడదు."


అక్టోబరు 25-వ తేదీన

అఖిలాంధ్ర కేంద్రములయందును 'జీవనజ్యోతి' విడుదల కాబడును




*For Particulars Apply to:*

JAYA FILMS Ltd., **Mylapur, Madras.**

# జీవిత విపరీతాలూ వ్యత్యాసాలు

ఒకేమారు రసమయ ఘట్టాలలో చూస్తారు




బుకింగు వివరములకు:

ఫేమస్ ఫిలింస్ సర్క్యూట్, నెల్లూరు.


## సంస్కృతము సర్వీస్ కమీషను

తే 28 ది నెల్లూరు కాశీకీ సంఘసభలో వి. కె. రాజగోపాలాచారిగారు తే 23-8-40 ది సర్వీసు కమీషనువారు చేసిన ప్రఖ్యాపనమును గురించి ఇట్లు చెప్పిరి:

తే 23-8-40 ది సర్వీసు కమీషనువారి ప్రఖ్యాపనము

ఇకమీద ఈ కమీషను తే 8-9-40 లోపుగా ఎవరి మాతృభాషవారు ఉద్యోగమునుకోరు జిల్లాభాషగా యున్నదో, మరియు ఎవరు, వారు ప్రస్తుతము నివసించు జిల్లాకలెక్టరువారి యుండిగాని, రెవిన్యూడివిజనల్ అధికారియుండిగాని, వారు ఏ జిల్లాలో ఉద్యోగమును కోరుచున్నారో, ఆ జిల్లాభాషలో బాగుగా మాట్లాడుటకును, ఆ భాషలో యుండు ఆఫీసు సమాచారములుగల చేవ్రాతను కష్టములేక చదువుటకును, ఆ భాషను, వ్రాయుటకును తెలిసియున్నట్లు సర్టిఫికేట్లు పొంది యుండువా! వారివద్దనుండి అప్లికేషనులు అంగీకరింపను.”

మునుపటికంటె ఇది కొంచెము మేలు అయినప్పటికిని, చాలవరకు పరిష్కార దీయముగా ఉన్నది. దీని ఫలితమేమనగా (1) ఒక జిల్లాలో చదువు సంస్కృతవిద్యార్థి ఆ జిల్లాలో చేరని ఒక యూరోపియన్ మొదలగు జిల్లాఅధికారులదగ్గర, వాని మాతృభాషా ప్రావీణ్యమునుగురించి సర్టిఫికేటు పొందడం అసాధ్యముగుట. (2) ఒక జిల్లాలో ఆ జిల్లాకు సంబంధపడని మాతృభాషగల విద్యార్థి ఉన్నాడనుకొనుము. వానికి మాతృభాషకంటె, వాడు ప్రస్తుతం ఉన్న జిల్లాలోనే, వాడు ఉద్యోగముకోరును. అందువలన కమీషను వారు ప్రఖ్యాపనము చేసినట్లు వాడు వాని మాతృభాషకాని జిల్లాలో ఉన్నందున, వానికి ప్రస్తుతం ఉన్న జిల్లాభాష బాగుగ వచ్చినప్పటికిని, ఆ జిల్లాలో ఉద్యోగము చూచుకొనుటకు వీలులేదు. పోనీ, మరల మాతృభాషగల జిల్లాలోనే ఉద్యోగము దొరకనిమ్ము అనుకొనినయెడల, అభ్యాస వచ్చిన జిల్లాఅధికారి వాడుండు జిల్లాలో లేని యెడల, మాతృభాషగల జిల్లాలోకూడ వాడు ఉద్యోగము చూచుకొనుటకు వీలులేదు. ఒకవేళ అట్లు వాడుండు జిల్లాఅధికారికి విద్యార్థి మాతృభాష తెలిసినవాడైనను, విద్యార్థి చాలకాలము నుంచియు, మాతృభాషవదలి ప్రస్తుతం ఉండు జిల్లాలో ఉన్నందున మాతృభాషలో ప్రవీణత సంపాదించి యుండనందున వాడు మాతృభాషగల జిల్లాలోకూడ ఉద్యోగము చూచుకొనుటకు అవకాశములేదు.

కావున దీనిని వెంటనే గుర్తెరిగి, కమీషను వారు, ఈ ప్రఖ్యాపనమును మరల మార్పుచేయవలయుననియు, అందులో సంస్కృత విద్యార్థులకు, ఇతర భాషావిద్యార్థులతో సమానత ఇవ్వవలయు ననియు చెప్పిరి.

---

## తిరువూరుకు మరో పశువుల డాక్టరు కావాలె

తిరువూరు తాలూకాలో సుమారు 90 గ్రామాలున్నాయి. తాలూకాకంతా ఒకటే డాక్టరు. డాక్టరుగారు గ్రామాలమ్మటి టూరింగు పోతే హెడ్ క్వార్టర్సులో పశువులకు జబ్బుచేస్తే దిక్కులేదు. ప్రభుత్వంవారు అనుమతిస్తే ఇద్దరు డాక్టర్లను నియమించకపోయినట్లయితే పశునష్టం ఉపద్రవమవుతుంది.

మురుకుంట్ల వెంకటప్పయ్య,
ఆం. రా. రై. సం. సభ్యుడు.
కృష్ణజిల్లాబోర్డు మెంబరు.

కథ: **" గాబరా "**

6-వ పేజీ తొరవ.

ప్రశాంతంగావుంది యిల్లు నిర్మలతో గూడిన అతని జీవితమే నిర్మలమైంది. అతనికాయిలవాటు తీరపోతే యెంత ఆనందమయుండో!

అమ్మా! అంటూ, అంతవరకూ కదలకుండా శవంలా వున్న సుబ్బయ్య యిటుప్రక్కకు తిరిగాడు. వెంటనే యెదుటనే నిలుచునియున్న నిర్మలను చూచాడు. కన్నీరు నింపాడు.

'దాహం' అన్నాడు. వెంటనే దాహాన్నిచ్చింది. కొంత తేరుకున్నాడు, విలాసదృష్టులు ప్రసరిస్తున్నాడు సుబ్బయ్య.

వినోదంగా చలాకీగా భలే గాభరా చేశారే నన్ను అంది నిర్మల.

యేం? అలా అంటున్నావేం! అన్నాడు నీరసంగా.

అతన్ని మాటాడించి అలసటపాలు చేయడానికిష్టంలేక కాబోలు మాటాడొద్దని సంజ్ఞ చేసింది.

ఆమాట వినగానే అతనికీ మనస్సులో గాభరా గాభరాగా వుండెందుకో!

త్రాగుడువల్ల చెడిపోయే సంసారాలు లక్షలున్నాయి. అలాగే ప్రశాంతమైన నిర్మల మనస్సు కూడా గాభరా మయమైంది. దాన్నికెవరు కట్టరే యెవరూ!

## బెంగాలు సెకండరీ విద్యావిధాన చట్టము

బెంగాలు సెకండరీ విద్యావిధానము బిల్లు శాసింపబడినయెడల దానియొక్క అనర్థములను ఖండించుటకుగాను ప్రజలకు బోధించుటకై కలకత్తాలో ఒకకమిటీ ఏర్పరుపబడినది. ప్రముఖ విద్యాబోధకులు ఈ కమిటీలో చేరివున్నారు. కలకత్తాలోని సెకండరీస్కూళ్ల హెడ్‌మాస్టర్లు ప్రెసిడెంట్లు, కార్యదర్శులు ఈకమిటీని ఏర్పాటు చేసిరి.

అచ్చట జరిగిన ఒకసభలో, బడిలో చదువు బాలుర తల్లిదండ్రులుగాని, గార్డియనులుగాని విద్యాబోధకులు ఏరీతిగా వుండవలెనో తెల్పుతూ ఒక కాయితముమీద సంతకము చేసి యివ్వవలయును. హైస్కూలు ఉపాధ్యాయులు ఈసంతకములను తీసికొని వారి యిష్టప్రకారము విద్యాబోధకులను నియమించడానికి ఏకోన్ముఖంగా తాము పనిచేయుదురు.

బెంగాలు మంత్రివర్గమువారు తయారుచేసిన ఈబిల్లు చాల గర్హింపతగియున్నదనియూ, దీనివిషయమై ప్రజాభిప్రాయము కనుకొనుటకై బిల్లును ప్రకటించవలెననియూ బెంగాలు అసెంబ్లీ సభలో తీర్మానమును ప్రతిపాదించిరి. మంత్రివర్గము దానిని నిరాకరించిరి. ఇదికేవలము గర్హనీయమని సభవారు తీర్మానించిరి.

## వైస్రాయికి హిందూమహాసభ షరత్తులు.

వైస్రాయి కార్యక్రమంలో హిందూసభకు 3 స్థానాలు యివ్వాలనీ, ముస్లిములు కానట్టి యితర అల్పజాతులకు స్థానంయివ్వాలనీ పోర్టుఫోలియోల పంపకంలో ఏలాటి వప్పందాలు కూడవనే మున్నగు షరత్తులు వైస్రాయికి తెలియజేసిరి.

## సిరియా పరిస్థితి.

### ఉనికిపట్టు.

సిరియాకు ఉత్తరము టర్కీ, పశ్చిమంగా ఇరాక్, సౌదీ అరేబియాలు, తూర్పు ఇరాక్, పడమట మధ్యధరా సముద్రమునూ కలవు.

### విస్తీర్ణ జనాభాలు.

సిరియాయొక్క విస్తీర్ణం 58000 చదరపు మైళ్ళు. జనాభా 3400000.

### ఇతర వివరాలు.

ఇచ్చట ప్రజలు అరబ్బీభాష మాట్లాడుతారు. పూర్వము సిరియా ఫ్రెంచి ప్రొటెక్టొరేటుక్రింద వుంటూవచ్చింది. ఫ్రెంచిపతనంతో అది విడిపోయింది. అచ్చట చాలకాలంనుండీ ఆరేబియా కంతటికీ ఒక జాతీయోద్యమంకలదు. ఇది పేరుపొందినది. 1936 సం॥ నవంబరు డిసెంబరు నెలలో జరిగిన సంధిప్రకారం ఫ్రాన్సు సిరియాను 3 సం॥ అయిన తర్వాత స్వతంత్రరాజ్యంగా చేస్తానన్నది. దానికి బదులుగా ఫ్రెంచివారి రక్షణకై సైన్యాన్ని సిరియా కాపాడుతానన్నది.

ఫ్రెంచిపార్లమెంటు ఇప్పటికికూడా ఆ సంధి షరత్తును స్థిరపరచలేదు. ఈ యుద్ధమువలన ఈ విషయం ఇంకా కొన్నాళ్లు వాయిదాపడవచ్చును.

### ఇటాలియన్ల యుక్తి.

సిరియాకు ప్రక్కనే టర్కీవున్నది. అది పేరుకు తాటస్థ్యవిధానం అవలంబిస్తున్నదే గాని లోలోపల బ్రిటను వైపుకే తిరిగేట్టున్నది. సిరియాలో జాతీయోద్యమము ప్రబలి వారు బలిష్టులయినయెడల ఇటలీకి అపాయకరము. ఫ్రాన్సుపతనంతో ఫ్రెంచి ప్రొటెక్టొరేటు క్రిందనున్న కాలనీలుఅన్నీ డీగాలు సేనానివైపుకు తిరిగి జర్మనీతో యుద్ధం చేస్తామని తీర్మానించినట్లు సిరియా కూడా చేస్తుందేమోనని భయపడి ఇటలీ సిరియాను నిరాయుధముగా చేస్తున్నది.

## ఋణపరిష్కార చట్టము.

### ఫెడరలుకోర్టు అపీలు.

రాష్ట్ర శాసనసభకు ఋణపరిష్కార చట్టాన్ని చేయుటానికి అధికారముందా [అనే ప్రశ్నగల్గిన కేసు ఫెడరలుకోర్టుకు అపీలు చేయబడినది. మద్రాసు ప్రభుత్వం తరఫున అడ్వొకేటు జనరలు వాదించడానికి ఫెడరలుకోర్టువారు అనుమతించినారు.

అక్టోబరు 16 వ తేదీకి కేసువాయిదా వేయబడియున్నది.

## కలకత్తా విమానదాడి హెచ్చరిక.

కలకత్తాపై ఒకవేళ విమానదాడి జరిగే పక్షములో ప్రజల రాకపోకల విషయమై కష్టము కేర్పడవచ్చు. అట్టిసమయంలో దీపాలుపెట్టి పని చేసే అవసరం ఏర్పడేవరకూ ఆఫీసులను తెరచివుంచక మూసివేయవలయును అని ప్రభుత్వం హెచ్చరించింది. ఇదేవిధంగా 24 పరగణాల జిల్లాలోని పారిశ్రామిక ప్రదేశంలోనూ, హౌరా, హుగ్లీలలోనూ జరుగుతుంది. కాని యిది ముందు జాగ్రత్తకోసం తీసుకునేచర్యగాని మరేంగాదు.


సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము





అమృతాంజనము




తామరమందు

సకలవిధములైన చర్మవాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును




"శాంతాచికిత్సాశ్రమము" — డాక్టర్ సి.ఎ. కె. చార్య.

పల్సుస్పెషలిస్టు (నాడీ నిపుణులు)

హెడ్డాఫీసు: ఒంగోలు :: బ్రాంచి: నెల్లూరు.

నెల్లూరులో గురువారం మొదలు ఆదివారం వరకు ఉందురు.

కన్సల్టింగు ఫీజు రూ. 1—0—0

టవునులో యింటికివచ్చి చూచి సలహా యిచ్చుటకు రూ. 2—0—0

పరీక్షాసమయములు!

ఉదయం 7 గంటలు మొదలు 9-30 వరకు

సాయంత్రం 3 ,, ,, 5 వరకు

తలిమ్మరోడ్డులలో ఒంగోలు లోనుందురు.



సర్వవిధ రోగములను, రోగులు కోరెడి ఆహారములతో

శ్రీమాన్ చిలకపాటి ఆచార్యులుగారి "శాంతాచికిత్స"

ఈ నవీన చికిత్స, దేశకాలస్థితులను, బలాబలములను గమనించి చేయుదురు.

# పడగొట్టబడిన విమానాలు.

—※—

సెప్టెంబరునెల ప్రారంభంనుండీ తే 18-9-40 ది వరకూ జర్మన్ విమానాలు, బ్రిటీషు విమానాలు ఎన్ని పడగొట్ట బడినదీ, రాయల్ పైలట్లు ఎందరు బ్రతికినది తెల్పేపట్టిక.

| తేది | పడగొట్టబడిన జర్మన్ విమానాలు | పడగొట్టబడిన బ్రిటిష్ విమానాలు | మృతులు గానున్న బ్రిటిషు పైలట్లు |
|---|---|---|---|
| 1 | 25 | 15 | 9 |
| 2 | 55 | 20 | 12 |
| 3 | 25 | 15 | 8 |
| 4 | 54 | 17 | 12 |
| 5 | 39 | 20 | 9 |
| 6 | 46 | 19 | 12 |
| 7 | 103 | 22 | 9 |
| 8 | 11 | 3 | 1 |
| 9 | 52 | 13 | 6 |
| 10 | 2 | 0 | 0 |
| 11 | 89 | 24 | 7 |
| 12 | 3 | 0 | 0 |
| 13 | 2 | 0 | 0 |
| 14 | 18 | 9 | 8 |
| 15 | 185 | 25 | 14 |
| 16 | 7 | 0 | 0 |
| 17 | 12 | 3 | 2 |
| 18 | 48 | 12 | 9 |
| మొత్తం | 776 | 217 | 118 |

## ఉపాధ్యాయుల సంసారభారం.

ప్రాథమిక ఎయిడెడ్ ఉపాధ్యాయుని రాబడి ఖర్చులు—

| | స్కేలు |
|---|---|
| సెకండరీగ్రేడుకు | 14/- రూ. |
| సెకండరీగ్రేడుకు | 18/- రూ |

పైచెప్పిన స్కేళ్లు ఉపాధ్యాయులకు సక్రమముగా రావు. పైగా మూడు నెలలకు ఒకసారి ఇచ్చునప్పుడు మే నెలకు జీతము ఇవ్వరు. ఈ సంస్థలో నాటికి 85 వంతు ఉపాధ్యాయులు ఉద్యోగము ... మిగత 15 వంతులవారు ఈ మూడు నెలల జీతమున్నూ ... గ్రాంటులో నే ప్రతిపత్తి ప్రకారము తీసుకొనును. కొందరు మే నెలల్లో సరిగా 3 నెలలకు ఇవ్వరు. పైగా ఇప్పటి యుద్ధపరిస్థితి వలన ఆ పాఠశాలకు దుర్భరముగా నున్నది (ఎ.ఏ.) ఉపాధ్యాయులు మాత్రము పూర్తిగా కష్టముల పాలైరి. సామాన్య సంసారములో ఒకటేగాని ఉపాధ్యాయుడు, అతని భార్య, అతని తల్లిదండ్రులు, ఒకరిద్దరు పిల్లలు వుండినచో సక్రమముగా అవసిఖర్చులకు.

రాబడి.

సైయరుకు ఖర్చులుపోను రు 12 లేక 13 లు.

సెకండరీకి రు 16 లేక 17 లు.

ఖర్చులు.

| | పట్నం | పల్లెలు |
|---|---|---|
| బియ్యం | రు 14-0-0 | రు 15-0-0 |
| చిల్లరసామానులు | 4-0-0 | 2-0-0 |
| ఇంటిబాడుగ | 2-0-0 | 1-0-0 |
| చాకలి, మంగలి | 2-0-0 | 1-0-0 |
| మొత్తం | 22-0-0 | 19-0-0 |

పై రా:- ఇందులో సుద్దలు, పండుగఖర్చులు, వివాహాలు చేర్చలేదు. ఉపాధ్యాయుల పరిస్థితి పైన కనుబరచిన విధంగానున్నది. ఇప్పుడు మరీ అధ్వాన్నముగా నున్నది. కావున ప్రభుత్వమువారు ఈ యుద్ధసమయములో ఎయిడెడ్ ప్రాథమిక ఉపాధ్యాయులకు అందరికీ నిర్ణీతమైన జీతాన్ని ... అతీతముగ ఇవ్వవలెనని 3 నెలలకొకసారి పంపే ఉపాధ్యాయుల జీతము ... ప్రార్థించుచున్నాము. యుద్ధ సమయంలో నైనా ప్రతి ఎయిడెడ్ ఉపాధ్యాయునికి వ్యక్తిగా రూ 20/- లు స్కేలుగా ఇచ్చి అందులో యుద్ధకాలమందున్న గా 1 రూపాయి 1 అణా ... ఒకపూట కడుపు నింపు కొని అయినను ఉపాధ్యాయులు సంతోషముతో నుందురు. ఇప్పుడు ... పూర్తిగా ... ప్రతిదీ ... ప్రియమైనది. ఇట్టి సమయములందే ప్రభుత్వమువారు ఈ పేద ఎయిడెడ్ ఉపాధ్యాయులను దయజూడవలయును.

కేశ్వర కొండలరావు,
సెక్రటరీ, జి. తా|| ఎ. ఎ.
పాఠ్యాలబెట్టచర్చ యూనియన్.

—

## కుడుప వ్యాపారపట్టము.


ఈచట్ట ప్రకారము లైసెన్సు పొందకుండా పరువులమీద అప్పుగు ఇచ్చు వ్యాపారము చేయరాదు. ఇది తే 1-10-40 ది నుండి అమలులోకి వచ్చెను.

—

## వెన్నెల

అమలాపురాకాశంనుండి "వెన్నెల" (వారపత్రిక) త్వరలో ప్రకటిస్తుందట ఆంధ్ర లోకమునకు జాతివిధ.

—






మోతాదులో మోహనరూపం

ఆమె కల్లరావుమాదిరిది. లోడి స్త్రీలు ఎంతోమంచి, "లోధ్ర" సేవించడం. అలా సేవించిన వారందరికీ గర్భాశయ రోగములు నివర్తి యైనవి; గుమ్మడిపళ్లలాంటి కుమారులనూ కుమార్తెలను కన్నారు. అందువల్లనే మోతాదుతో మోహనరూపం చూస్తూవుంటుందిఆమె.

"లోధ్ర" స్త్రీలకు పరిపూర్ణారోగ్యాన్ని ప్రసాదిస్తుంది. గర్భాశయలోపాల్ని పాలద్రోలి సత్వం తాన ప్రదాయిని కొరుతుంది. అందువల్ల యెటువంటి రుగ్మతలువున్నా స్త్రీలు "లోధ్ర" సేవించాలి.

"లోధ్ర" సర్వత్ర విక్రయం




కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణీ డిపో.

ట్రేడ్‌మార్కు



రిజిస్టరు 2480

మా భువనేశ్వరి గులికలు పక్షవాతం, ధనుర్వాతం, చమ్మ, తిమ్మిర్లు కుదిర్చి, కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

ఇతరులు యిట్టిపేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్‌మార్కు గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గులికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

# కొండ్లపూడి ఆదిశేషారెడ్డి గారి విచిత్ర దావాలు

### రు 1-5-0 ల శివాయి జమ దావాలు హైకోర్టు వరకు ప్రాకుట.

కోవూరు తాలూకా తిరుణావాయి గ్రామంలో కొండ్లపూడి ఆదిశేషారెడ్డిగారికి గల ఖాళీస్థలములో యు 0.25 సెంట్లకు జాస్తిగా విస్తీర్ణము వున్నందున గవర్న మెంటువారు ఆక్రమణ వ్రాసి అందుకు రూ 1-5-0 లు వసూలుచేసి వందుకు శివిల్ కోర్టులో ఆదిశేషారెడ్డిగారు గవర్న మెంటు వారిమీద దావా చేసినాడు. మునసబు డిక్రీయిచ్చి నాడు. గవర్న మెంటువారు జిల్లాకోర్టులో అపీలు చేసినారు. జడ్జిగారు గవర్న మెంటువార్కి అను కూలం చేశారు. దానిమీద ఆదిశేషారెడ్డి హైకోర్టులో అపీలు చేసినందుకు యిది వినవలసిన విషయమేనని అపీలు అడ్మిటు చేశారు. దరిమిల్లా 3 సంవత్సరాలలో చేసిన వసూళ్లకు తిప్పక ప్రతి సంవత్సరం వక్కొక్క దావావంతున 3 దావాలు ఆదిశేషారెడ్డి గవర్న మెంటు వారిమీద దాఖలు చేశాడు. అవి పెండింగుగా వున్నవి. యీ ఫసలీకి (1350) సర్కారువారు 7 వ సెక్షను నోటీసు ఆదిశేషారెడ్డిగార్కి జారీచేశారు. 7 వ సెక్షను నోటీసు ఏమంటే ఆస్తి సర్కారువారి దనిన్నీ, అదివదలకుంటే శివిలు జయిలులో పెట్టివగైరా కఠిన చర్యద్వారా ఆస్తినుండి లేవదీ తెదమని అయివున్నది. ఆదిశేషారెడ్డి ఆనోటీసు యివ్వడం తప్పు అనిన్నీ, యిదివరకు వ్యవహారములలో వస్తూ కొని వున్నారనిన్ని గనుక ఆనోటీసు భాగం మార్చవలసినదనిన్నీ, శ్రీ కోవూరు తహశీలుదారు వారికి వ్రాయగా మొత్తం రు 1-0-0 లుగా తగ్గించినట్లు తెలిపినారు. అసగా యిన్ని సంవత్సరాలనుండి చేసిన వ్యవహారాల ఫలితం రు 0-5-0 తగ్గింది. నోటీసు మార్పునుగూర్చి తహశీలుదారు గారు ఏమి తెలుపనందున అందులగూర్చి ఆదిశేషారెడ్డి కోవూరు తహశీలుదారుగార్కి వ్రాసి వున్నాడు.

—

## మంచి పశుజాతికి చట్టం.

### మంచిఆబోతుల చేతనే పశువులను దాటించవలెను.

ప్రభుత్వం అనుమతించిన ఆబోతులు దప్ప తక్కిన అన్ని పశువులకు విధిగా విత్తులు గొట్టవలెను. వెటర్నరీ డాక్టరు విధిగా విత్తులు కొట్టించవచ్చును. చట్టాన్ని ధిక్కరిస్తే రు 50 లు జరిమానా.

ఈచట్టం 1-10-40నుండి అములులోకివచ్చును.

ఆవులను, ఎద్రెలను చిన్నచిన్న పశువులచే దాటించకుండా ఆ బోతులను తయారుచేసి దాటించవలయును. ప్రతిమగ పశువునకున్నూ, విధిగా విత్తులను కొట్టించవలయును. ఏ రైతు దగ్గరగాని అట్టివిత్తులుకొట్టని పశువుండిన ఎడల వెటర్నరీ డాక్టరుగారు బలవంతంగా విత్తులు కొట్టించ వచ్చును. అట్టిరైతుకు అపరాధము విధించవచ్చును. ఆబోతులుగా గవర్న మెంటు వారు అంగీకరించినవి మాత్రమే వుంచబడవలెను. ఈఆజ్ఞకు విరుద్ధముగా నడచువారికి రు 50 లు జుల్మానా విధించబడును. ఈచట్టం మద్రాసు ప్రభుత్వమువారు 1-10-40 నుండి అములుపరుచు చున్నారు.

## నెల్లూరు ఆనరరీ స్పెషలు మేజిస్ట్రేటు.

—

### పీరుముద్దయిలపట్ల జూపుచున్న మానవప్రేమ.

విస్సా రాజగోపాలురావుగారు స్పెషలు ఫస్టుక్లాసు ఆనరరీ మేజిస్ట్రేటుగా చేయుచున్న సేవ ప్రశంసార్హము.

కేసులు విచారించుటలో కాలహరణ మొనర్చక, నిష్పాక్షికంగా, న్యాయపరిశీలనా బుద్ధితో పార్టీలకు అసౌకర్యము కలిగింపక ముద్దయిలకు పైతము ... ... జూపుచున్నందుకు వందనములు.

ఇతర మేజిస్ట్రేటులుగూడ పీరిపంథా ననుకరించిన బాగుండును.

—ఇస్కా చెంచయ్య.

—

## సూలూరుపేట వార్తలు.

—

ఎస్టేటు పాతతహశీల్ దారుకు ఉద్యోగం. క్రొత్తవారు గతనెల 20 తేది చార్జిపుచ్చుకొన్నారు. చార్జిలో అంతాకరెక్టు. మరురోజు ఉదయాన్నే లెక్కబెట్టుకొంటే రు 10/- కమ్మి. సిగ్గు! సిగ్గు!!

★

డి. పే, గారు వస్నెలకంటిని గుమాస్తాగా పంపారట. అతనికి పాకశాస్త్ర నిపుణతలేనందున తహసిల్ దార్ రెఫ్యూస్ చేశారు. మళ్ళీపంపగా మళ్ళీ రెఫ్యూస్.

వంటశాస్త్రం ఆసాంతంగా చదివినవాణ్ణి గరిటబాగా తిప్పగలిగినవాణ్ణి పంపమని పైకి వ్రాసుకున్నాడట, పాకశాస్త్రంలో ఉత్తీర్ణులైన వారెవరన్నా ఉంటే వెంటనే అప్లికేషనులు పెట్టుకోవచ్చును.

★

రెండు చక్రాలుగల ఒకమంచిబండి, రెండు ఎద్దులు, తోలేమనిషి, అన్నీకలిపి రు 16 ధరలో కావాలని రైతాంగంలో ఒకప్రకటన చేశాడట.

ఈలా క్రొత్తక్రొత్త సరుకులు దిగుతున్నాయి. ఏమన్నాబుఁలేంది?......

—ఒకరైతు.

—

## మన్నారుపోలూరు దేవస్థానం.


నాకర్లకు జీతబత్యాలు యివ్వనందువ తాలూకా ఆఫీసునుండి పడితరానికి యిచ్చేడబ్బును జీతాలు అన్నాన్నులక్రింద ఖర్చువ్రాస్తున్నారట.

దేవాలయంలో దాచిన తెప్పోత్సవ పరికరాలను అగ్నిదేముడు భక్షించాడట.

పట్టా ముచ్చలికాలు కరణం దస్తూరీలకే బట్వాడా చేస్తున్నారట.

ఇదంతాచూస్తే "అంధకారదర్బార్ పిత్తల్ కా దరవాజా" అన్నట్లున్నది.

—విలేకరి.







డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను


ఆరోగ్యము నిచ్చును.





SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0

జెంట్సు లీవర్ రిస్టువాచ్ నెం. 44


పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విట్జర్లాండ్ దేశములో లీవర్ సామానుతో చేయబడినది. ఒక్కనిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను అనేకవేలం యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటి.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

Western Swiss Watch Co,
Direct Importers POST BOX No. 68 MADRAS.

# ఆంధ్రదేశంలో 11 కేంద్రాల్లో ఈదినం విడుదల-

## ప్రజలు తండోప తండాలుగ నిరీక్షిస్తున్నారు.






బెజవాడ - దుర్గాకళామందిరం
గుంటూరు - సరస్వతీ టాకీసు
తెనాలి - సత్యనారాయణ టాకీసు
బందరు - బృందావన టాకీసు
ఏలూరు - రామకృష్ణా టాకీసు
విజయనగరం - కృష్ణసినిమా
రాజమండ్రి - హనుమాన్ పిక్చరు పాలెసు
విశాఖపట్నం - పూర్ణథియేటర్
కాకినాడ - క్రౌన్ టాకీసు
సికింద్రాబాదు - రాజేశ్వరీ టాకీసు
బెంగుళూరు - సాగర్ టాకీసు

డైరెక్టర్ రామబ్రహ్మం

బుకింగు వివరాలకు: సరస్వతీ టాకీస్ లిమిటెడ్, బెజవాడ.

బ్రాంచి: గాంధీనగర్, బెంగుళూరు సిటి.

N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.